క్లుప్తంగా

రథయాత్ర విజయవంతం చేయాలి


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

హుజూరాబాద్: ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోరుతూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తలపెట్టిన రథయాత్ర 23న హుజురాబాద్‌కు చేరుకోనుంది. ఈ నేపథ్యంలో రథయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి బచ్చలకూర వెంకటేశ్వర్లు కోరారు. గురువారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. 29 ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ పేరుతో ప్రతి పార్టీ ఓట్లు దండుకొని ఎన్నికల్లో గెలిచిన అనంతరం మోసం చేస్తున్నాయని, రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతను చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నవంబర్ 7న హైదరాబాద్‌లో తలపెట్టిన బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో మాదిగ, ఉపకులాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరుకావాలన్నారు. సమావేశంలో ఎంఎస్పీ నియోజకవర్గ కోఆర్డినేటర్ వసంత్, జిల్లా కన్వీనర్ రామచంద్రం, కోకన్వీనర్ శ్రీనివాస్, నాయకుడు వెంకట్ స్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అనిల్, రవీందర్, ఎంఈఎఫ్ నాయకులు సమ్మయ్య, మల్లయ్య, ప్రకాష్, ముఖేష్, సంపత్, లక్ష్మయ్య తదితరులున్నారు.

ఫర్నీచర్ అందజేత


సామగ్రి అందిస్తున్న దాతలు


శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ మత్స్యపారిశ్రామిక సంఘానికి గురువారం రిటైర్డ్ ఉద్యోగులతోపాటు పీఈటీ ఫర్నీచర్ అందజేశారు. గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తుడు రిటైర్డ్ ఏఎస్సై పోచయ్య, పీఈటీ రమేశ్ బీరువా, ఇరవై కుర్చీలు, టేబుల్ బహూకరించారు. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పాపయ్య, రవి, తిరుపతి, సదయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బొడిగె శోభ పర్యటన


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శోభ

రామడుగు: మండలంలోని రుద్రారం, రంగసాయిపల్లి గ్రామాల్లో గురువారం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకురాలు బొడిగె శోభ పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్‌రెడ్డి, శక్తి కేంద్రాల ఇన్‌చార్జి కట్ట రవీందర్, మునిగంటి శ్రీనివాసాచారి, నాయకులు కోటగిరి నరేంద్రచారి, జిట్టవేని అంజిబాబు, జిన్నారం విద్యాసాగర్, పొన్నం శ్రీనివాస్, భాస్కరాచారి, నీలం రవి, శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

వృత్తి విద్యతో ఉద్యోగాలు


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ వీరరాజు

జమ్మికుంట: వృత్తి విద్యతో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు పొందడంతోపాటు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని జీఎస్ఆర్ ఐటీఐ ప్రిన్సిపల్ ముష్క వీరరాజు, ఐటీఐ రిజనల్ డిప్యూటీ డైరెక్టర్ సీతారాములు అన్నారు. కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. విద్యార్థులు ఐటీఐ ద్వారా అనేక అవకాశాలు అందిపుచ్చుకోవచ్చాన్నారు. గర్ల్స్ ఐటీఐ ప్రిన్సిపల్ కవిత, తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ సెక్రటరీ గోపాల్‌రావు, సెక్రటరీ చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ వెంకటేశ్వరరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ ఓల్డ్ ఆఫ్ ఇంజనీర్స్ అధ్యాపకుడు రామచంద్రారెడ్డి, జీఎస్ఆర్ ఐటీఐ అధ్యాపకులు హరీశ్, రాజశ్రీ, మణిదీప్, సతీష్‌కుమార్, రంజిత్, సాగర్, మధుకర్, రమేష్, అంజిబాబు పాల్గొన్నారు.

పరామర్శ

గంగాధర: మండలంలోని గర్శకుర్తికి చెందిన రేణికుంట తిరుపతి గుండెపోటుతో మృతి చెందాడు. గురువారం కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ తిర్మల్‌రావు, యాదవ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణలు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంట మాజీ జెడ్పీటీసీ బాబు, మాజీ ఎంపీటీసీ బాపురెడ్డి, కొండగట్టు ఆలయ కమిటీ డైరెక్టర్ గంగాధర్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన


వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్


చొప్పదండి తహసీల్దార్ కార్యాలయంలో బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ప్రఫుల్ దేశాయ్

రామడుగు: మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను గురువారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రఫుల్ దేశాయ్ తనిఖీ చేశారు. ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని, ఎన్నికలు సక్రమంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీవో భాస్కర్ రావు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

చొప్పదండి: సదిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 5న నిర్వహించే గణిత పరీక్ష పోటీకి సంబంధించిన బ్రోచర్‌ను అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు నవంబర్ 1లోగా సదిశ ఆర్గ్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. నిరుపేద విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ప్రైవేటు కళాశాలల్లో ఉచిత విద్య, వసతి, స్కాలర్‌షిప్ అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ జక్కని నరేందర్, డీటీ శ్రీనివాస్, సదిశ ఫౌండేషన్ వలంటీర్లు ద్యావ నీవీన్ రెడ్డి, గజ్జెల ప్రవీణ్, అశోక్ రెడ్డి, అజయ్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాపై నిఘా

సభలు, ర్యాలీలకు అనుమతి తప్పనిసరి, తిమ్మాపూర్ సీఐ ఇంద్రసేనారెడ్డి

తిమ్మాపూర్: ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంచామని, రెచ్చగొట్టే పోస్టులు పెట్టొద్దని, సభలు, ర్యాలీలకు అనుమతి తీసుకోవాలని తిమ్మాపూర్ సర్కిల్ సీఐ ఇంద్రసేనారెడ్డి సూచించారు. సర్కిల్ పరిధిలోని తిమ్మాపూర్, చిగురుమామిడి, గన్నేరువరం మండలాలకు చెందిన అన్ని పార్టీల నాయకులు, పోలీసులకు ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించారు. కోడ్ ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యక్తిగత దూషణలు, మతపరమైన ఆరోపణలు, విమర్శలు, కించపరిచే వ్యాఖ్యలు, ప్రసంగాలు చేయొద్దన్నారు.


మాట్లాడుతున్న సీఐ ఇంద్రసేనారెడ్డి

తప్పుడు పోస్టులు పెడితే కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు ప్రమోద్ రెడ్డి, నర్సింహారావు, రాజేశ్ అన్ని పార్టీల మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

రాంలీలా పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాంలీలా ఉత్సవ సమితి నాయకులు

చొప్పదండి: పట్టణంలోని క్రీడా మైదానంలో 23న రాంలీలా నిర్వహిస్తున్నామని, పట్టణ ప్రజలతో పాటు మండలంలోని ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వీహెచ్‌పీ మండల అధ్యక్షుడు పడకంటి కృష్ణ, రాంలీల ఉత్సవ సమితి కన్వీనర్ కటుకం మహేశ్ కోరారు. గురువారం చొప్పదండిలో రాంలీలా కరపత్రం ఆవిష్కరించారు. ఎనిమిదేళ్లుగా రాంలీలా విజయవతంగా నిర్వహిస్తున్నామని, 23న సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలతో పట్టణం ప్రత్యేక శోభను సంతరించుకోనుందని తెలిపారు. కార్యక్రమంలో చేపూరి సత్యానారాయణ, మొలుమూరి రమేశ్, ఎన్నం మునీందర్, కొల్లూరి ఆనందం, దండె లింగయ్య, దూస రాము, మహేశ్, సుధాకర్, సాంబమూర్తి, లక్ష్మీరాజం, మల్లేశ్, ప్రశాంత్, సత్యం, శ్రీనివాస్, ఆర్. రాజు, తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మానకొండూర్: గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సుడా చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు అన్నారు. మానకొండూర్‌లోని సుడా క్యాంపు కార్యాలయంలో గురువారం కార్యకర్తలతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని, రసమయి బాలకిషన్ గెలుపుకోసం నవంబర్ 30 వరకూ పోరాడాలని కోరారు. మూడోసారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, ఎంపీటీసీ ఉండింటి సులోచన శ్యాంసన్, పిట్టల కవితమధు, ఉప సర్పంచ్ నెల్లి


మాట్లాడుతున్న జీవీ రామకృష్ణారావు

మురళీ, గడ్డం సంపత్, బోద రాజశేఖర్, కొత్తకొండ నా గయ్య, అవినాశ్, పుష్పలత, అనిత, నెల్లి శంకర్, గుర్రం కిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కవ్వంపల్లి, ఆరెపల్లి దళిత వ్యతిరేకులు


మాట్లాడుతున్న దళిత సంఘం నాయకులు

తిమ్మాపూర్: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ దళిత వ్యతిరేకులని బీఆర్ఎస్ తిమ్మాపూర్ మండల నాయకులు విమర్శించారు. కొత్తపల్లిలో ఓ వివాహానికి హాజరైన ఎమ్మెల్యే రసమయిపై దాడికి యత్నించిన కవ్వంపల్లి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నమస్కారానికి ప్రతి నమస్కారం చేయాల్సిన కవ్వంపల్లి గర్వంతో సంస్కార హీనంగా ప్రవర్తించారని ఆరోపించారు. ఎన్నడూ నియోజవర్గంలోని దళిత కుటుంబాల బాధలను, వారి సమస్యలను పట్టించుకోని నేతలు ఎన్నికల ముందు ప్రజల్లోకి వస్తున్నారని అన్నారు. రసమయి బాలకిషన్‌ను దళిత ద్రోహి అంటూ ఆరెపల్లి మోహన్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. మానకొండూరు తొలి ఎమ్మెల్యేగా దళితులకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా పనిచేస్తూ నియోజకవర్గంలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను ప్రతిష్ఠించడంతోపాటు, దళితుల అభ్యున్నతి, ఆత్మగౌరానికి గ్రామగ్రామాన అంబేద్కర్ కమ్యూనిటీ హాళ్లు నిర్మించిన రసమయిని విమర్శించడం సరికాదన్నారు. ఎన్నికల్లో గెలవలేమని వ్యక్తిగత దాడులు, దూషణలకు దిగుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ దళిత సంఘాల సీనియర్ నాయకులు సర్పంచులు, మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

'ఆరోపణలు మానుకోవాలి'

జమ్మికుంట: ఆత్మగౌరవంతో ఈటల రాజేందర్‌తో కలిసి పని చేశాం, ఉద్యమ నాయకులను ఈటల ఏనాడు పట్టించుకోలేదని, బీజేపీ నాయకులు చిల్లర ఆరోపణలు మానుకోవాలని బీఆర్ఎస్ ఉద్యమ నాయకుడు జువ్వాజి కుమారస్వామి, మైనార్టీ నాయకులు మహమ్మద్ జానీ అన్నారు. గురువారం పట్టణంలో మాట్లాడారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరామని, బీజేపీ నాయకులు మీడియా సమావేశాల్లో అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ఆరోపణలు చేసిన నాయకులు అమరవీరుల స్థూపం వద్ద నిరుపించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యూత్ నాయకులు రాపర్తి అఖిల్‌గౌడ్, మార్క అరవింద్ గౌడ్, పొన్నాల అనిల్, నల్లగోని శ్రీనివాస్, పిట్టల అనిల్ , ఎర్రబాటి రమేష్, వంశీ, చందు, శ్రీను, మధు, కృష్ణ, యుగంధర్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు


బహుమతులు అందజేస్తున్న శేఖర్‌గౌడ్

మానకొండూర్: మండలంలోని చెంజర్ల గ్రామంలో దసరా పండుగ పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ గురువారంతో ముగిసింది. పోటీల్లో చెంజర్ల, ఖాదర్‌గూడెం నిజాయితీగూడెం, పెద్దూర్‌పల్లి గ్రామాలకు చెందిన జట్లు పాల్గొన్నాయి. పోటీల్లో నిజాయితీగూడెం జట్టు గెలుపొందగా రన్నరప్‌గా ఖాదర్‌గూడెం జట్టు నిలిచింది. జెడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, ఎంపీటీసీ గడ్డి రేణుక గణేశ్, విజేతలకు బహుమతులు అందజేశారు. యువత క్రీడల్లో రాణించాలని, అన్నిరంగాల్లో ముందుండాలని యువతను కోరారు. కార్యక్రమంలో వరుకోలు రాకేశ్, కడారి ప్రభాకర్, చామంతుల శ్రీనివాస్, బొమ్మెన మధు, పొన్నాల శేఖర్, గొల్లెన కుమార్, సంపత్, వరుకోలు ప్రకాశ్, క్రీడాకరులు, తదితరులు పాల్గొన్నారు.

రూ.30 వేల విరాళం

చొప్పదండి: మండలంలోని కొలిమికుంటకు చెందిన అనాథ బాలుడు కొమ్ము నవదీప్‌కు గ్రామస్తులు రూ. 30 వేలు అందించారు. సర్పంచ్ తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ తోట కోటేశ్, తదితరులు విరాళాలు సేకరించి గురువారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిపాజిట్ పత్రాలను బలుడికి ఇచ్చారు. కార్యక్రమంలో సత్తు తిరుపతి, నెరుమట్ల మల్లేశం, చొక్కాళ్ల తిరుపతి, సత్తు తిరుపతి, ఆకుల సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు కార్యవర్గం


అభినందిస్తున్న జితేందర్‌రెడ్డి, వీరారెడ్డి

గంగాధర: మండలంలోని అచంపల్లి గ్రామ మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రుద్ర మోహన్, ఉపాధ్యక్షులుగా అంగిరేకుల నరేష్, రుద్ర శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా అంజయ్య, కోశాధికారిగా నర్సింగం ఎన్నికయ్యారు. నూతన కమిటీని చొప్పదండి నియోజకవర్గ మున్నూరుకాపు కోఆర్డినేటర్ మద్దపల్లి శ్రీనివాస్ పటేల్ అభినందించారు.

నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

తిమ్మాపూర్: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గురువారం శ్రీలక్ష్మీనర్సింహారెడ్డి సంఘం అధ్యక్షుల ప్రమాణ స్వీకారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు నరహరి జగ్గారెడ్డి, మండల గౌరవ అధ్యక్షుడు ఇనుకొండ జితేందర్‌రెడ్డి అధ్యక్షతన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దేవసాని తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఇనుకొండ నరసింహారెడ్డి, చింతకుంట వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాంచంద్రారెడ్డి, ప్రచారకార్యదర్శిగా ఇనుకొండ మాధవరెడ్డి, కోశాధికారి జనార్దన్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కొమ్మర శ్రీనివాస్‌రెడ్డి, సోమిరెడ్డి మనోహర్‌రెడ్డి, పలువురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండ గోపాల్‌రెడ్డి, తిమ్మాపూర్ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, దావు సంపత్‌రెడ్డి, పెండ్యాల కేశవరెడ్డి, రాంరెడ్డి, రెడ్డి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కులగణన జరిపించాలి

మాన కొండూర్: దేశవ్యాప్తంగా సమగ్ర కుల గణన జరిపించాలని బీసీ సంక్షేమ సంఘం మానకొండూరు మండల అధ్యక్షుడు ముక్కెర సతీశ్‌కుమార్ అన్నారు. మండలంలోని ముంజంపల్లి గ్రామంలో గురువారం బీసీ సంక్షేమ సంఘం గ్రామ శాఖ ఎన్నికలు నిర్వహించారు.


మాట్లాడుతున్న ముక్కెర సతీశ్‌కుమార్

చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, విద్యా, ఉద్యోగ రంగాల్లో యాభై శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి, ఉపాధ్యక్షుడు చర్ల శ్రీనివాస్, కోశాధికారి వేల్పుగొండ సంపత్, నాయకులు పాల్గొన్నారు.


జమ్మికుంట: పూజలు చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

జమ్మికుంట: పట్టణంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతకు భక్తులు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అబాది జమ్మికుంటలోని శ్రీచెన్నకేశవస్వామి దేవాలయంలో మహిళలు కుంకుమపూజ, గణేశ్‌నగర్‌లోని దుర్గామాత మండపం వద్ద రాగూర్ రాజేశ్, రాగూర్ రాకేశ్ ఆధ్వర్యంలో మహాఅన్నదానం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో భక్తులు ఆకుల రాజేందర్, మాగంటి భాస్కర్, పల్లపు రవి, మోతె స్వామి, శ్యామ్‌జీ, కైలాసకోటి గణేష్, లక్ష్మి పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. మండపాల నిర్వాహకుల ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం


గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్: కార్యకర్తలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. ఎమ్మెల్యే సమక్షంలో పలువురు బీజేపీ నాయకులు గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. పోరండ్ల మాజీ సర్పంచ్, బీజేపీ నాయకుడు కోమటిరెడ్డి కిష్టారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రెడ్డి అంజిరెడ్డి, ఆయా గ్రామాల్లో నివివిధ పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బీఆర్ఎస్‌లో చేరిక

గన్నేరువరం: అంబేద్కర్ యువజన సంఘం మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడు, మండలంలోని గునుకులకొండాపూర్ గ్రామానికి చెందిన కొంకటి దేవరాజ్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో పేదలు, రైతులు, మహిళలకు మేలు జరిగేలా ఉందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గూడెల్లి ఆంజనేయులు, గ్రామశాఖ అధ్యక్షుడు న్యాలపట్ల శంకర్, అందే సంపత్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

చొప్పదండి: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కోరారు. మండలంలోని గుమ్లాపూర్, కాట్నపల్లి, రుక్మాపూర్, తదితర గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, తదితరులు పాల్గన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గన్నేరువరంలో గడపగడపకూ కాంగ్రెస్

గన్నేరువరం: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్ అన్నారు. మండలకేంద్రంలో గురువారం గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలతో అధికార పార్టీలో వణుకు పుడుతోందన్నారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్‌రెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కొమురయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొలుపుల రవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాతంగి అనిల్, పర్శరాం, విజేందర్, శ్రీకాంత్, సతీశ్, ప్రశాంత్, శ్రీమాన్ పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకుల

బీఆర్ఎస్, కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి


మానకొండూర్‌లో మాట్లాడుతున్న నిషాని రాంచంద్రం

మానకొండూర్: బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను తరిమికొట్టాలని బీఎస్పీ మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి నిషాని రాంచంద్రం అన్నారు. మానకొండూర్‌లో గురువారం పార్టీ మేనిఫెస్టోను విడుదల చేసి మాట్లాడారు. రెండు పార్టీలు మోసపూరిత మేనిఫెస్టోలతో ఓట్లు దండుకోవాలని చూస్తున్నాయని, నాణ్యమైన విద్య, వైద్యం అందించడమే బీఎస్పీ ధ్యేయమని, ఉద్యోగ భద్రత, సమాజానికి భరోసాగా ఉంటామన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు సంపత్‌గౌడ్, జిల్లా కార్యదర్శి వెంకన్నగౌడ్, సంపత్, ప్రభాకర్, మల్లయ్య, రాజమల్లయ్య, భాస్కర్, సత్యనారాయణ, రాజు, రమేశ్, మహేందర్, ఎదురుగట్ల సంపత్, హరీశ్, అరుణ్, సాయికృష్ణ, నిషానిగౌతమ్ పాల్గొన్నారు.